కర్నూలు | నంద్యాల
వార్త
7 జనవరి , 2025 మంగళవారం పేజీలు 4

## కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి

**- వై నాగేశ్వర్‌రావు యాదవ్**

సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్

కర్నూలు హాస్పిటల్, జనవరి 6, ప్రభాతవార్తః కేంద్ర ప్రభుత్వ స్థాయిలో బీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లద్దిక్ మల్లేష్ ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులతో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ రా ష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వర్‌రావు యాదవ్, మహిళా అధ్యక్షులు నూకాలమ్మ, నాగేశ్వర్‌రావు, శ్రీనివాసరావు, లక్ష్మణ్‌రావు, బాబు, ఉన్మాన్ బిగ్, లీలావతి, సరోజిని సూరి ఉమాశంకర్, రామకృష్ణ, గోవింద్, శంకర్, నారాయణమూర్తి, నక్కా గోవింద రాజు, చంటి, సుబ్రమణ్యం తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు బీసీలు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. బీసీలకు ప్రతే ్యక రక్షణ చట్టం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు 34 శాతానికి పెంపు, బీసీ భవనాలు నిరి ్మంచడం, సిఎస్‌గా బీసీ అయిన విజయానంద్‌ను నియమించడం బీసీలపై నారా చంద్రబాబు నాయుడు చూపిస్తున్నటువంటి అధరాభిమానాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామ న్నారు. చట్టసభల్లో అడుగుపెట్టని కులాలకు పార్టీ పదవుల్లో నామినెటేడ్ పదవుల్లో ఎమ్మెల్యే, ఎంఎల్‌సి, రాజ్యసభల్లో అవకాశం కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు



## శ్రీశైలం పూజారి ఇంట్లో.. చిరుతపులి సంచారం..!



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి06, ప్రబాతవార్త**



శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో ఆదివారం ఆర్ధరాత్రి పాతళగంగ సమీపంలో నివాసముంటున్న సత్యనారాయణ శాస్త్రి అనే పూజారి ఇంట్లో చిరుతపులి సంచారిస్తు హల్‌చల్ చేసింది. ఈ యొక్క దృష్యం నిఘా కేమేరాల్లో రికార్డు కావడం జరిగింది. ఈ చిరుత సంచారంను సిసి కేమేరాల ద్వారా చూసిన వారు భయోందళను గురిఅయ్యారు. ఈ సందర్బంగా స్థానికుల్లో, భక్తుల్లో ఆంధోళన మొదలైంది. చిరుత సంచారంతో క్షేత్రంలోని నివాసులను దేవస్థానం ఈఓ యం. శ్రీనివాసరావు అప్రమత్తం చేసారు. జనవాసాల్లోకి చిరుతల సంచారం పరిపాటిగా మారింది. ఆర్థరాత్రి చిరుత కలకలంపై దేవస్థానం అధికారులు సుండిపెంట అటవీశాఖ అధికారులకు సమాచారం తెలపడం జరిగింది. ఈ విషయంపై అటవీశాఖ రైంజ్ అధికారి సుభాష్ మాట్లడుతూ ఇప్పటికే రెండు టీంలను రంగంలోకి దించి ఎక్కడి నుండి చిరుతలు వస్తున్నాయాని గుర్తించే విధంగా చూడడం జరుగుతుందని తెలిపారు. భక్తులు కాని, స్థానికులు కాని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## బనగానపల్లె బైపాస్ రోడ్డు నిర్మాణానికి.. శ్రీకారం చుట్టిన మంత్రి బీసీ

- ఏడాదిన్నర కాలంలో రింగ్‌రోడ్డును పూర్తి చేస్తాం
- గడిచిన ఐదేళ్లల్లో రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ శాఖ పూర్తిగా నిర్వీర్యమైంది
- వచ్చే డిసెంబర్ నాటికి రాష్ట్రంలో రహదారులు నిర్మాణం పూర్తిచేస్తాం
- ఆర్‌అండ్‌బీ శాఖకు పూర్వవైభవం తెస్తాం

**బనగానపల్లె పట్టణంలో దాదాపు రూ.50కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే పట్టణ శివార్లలోని నంద్యాల రహదారిలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. బనగానపల్లె పట్టణ ప్రజల చిరకాల కల అయిన రింగ్‌రోడ్డును ఏడాదిన్నర కాలంలో పూర్తిచేస్తామని మంత్రి ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నేడు రింగ్‌రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రింగ్‌రోడ్డును 15కిలోమీటర్లకు పైగా నిర్మిస్తున్నమన్నారు. అలాగే నేషనల్ హైవే అథారిటీ పరిధిలో 4.5కిలోమీటర్లు, ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో 11కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే భూసేకరణ దాదాపుగా పూర్తయిందని, ఇంకా సేకరించాల్సిన కొంత భాగానికి ఆర్థిక శాఖ నుంచి రూ.5కోట్లు క్లియరెన్స్ అవుతుందని వివరించారు.**



**బనగానపల్లెరూరల్, జనవరి6, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారుల సహకారం తో నూతన రింగ్‌రోడ్డు ప్రాజెక్టును ఏడాదిన్నరలో పూర్తిచేసి, బనగానపల్లెకు మాత్రమే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వారికి కూడా అత్యాధునిక రింగ్‌రోడ్డును అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే విధంగా గడిచిన ఐదేళ్లల్లో ఆర్‌అండ్‌బీ శాఖను గత వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంతలరహిత రహదారులే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.861కోట్లతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి వివరించారు. ఇప్పటికే 50శాతానికి పైగా గుంతులు పూడ్చే పనులు పూర్తిచేశామని తెలిపారు. అకాల వర్షాలు, తుఫాన్‌ల వల్ల ఏడు జిల్లాల్లో పూర్తిచేయ లేకపోయిన పనులను ఇప్పుడు వేగవంతం చేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జనవరి నెలాఖరునాటికి రా ష్ట్రంలో రహదారులను గుంతలురహితంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. త్వరలోనే పీపీపీ విధానంలో దాదాపు 3వేల కిలోమీటర్ల రహదారుల నిర్మాణం చేపడతామని, ఇప్పటికే అంచనా వ్యయం పై ఓ ఏజెన్సీని నియమించినట్లు తెలిపారు. అలాగే కొత్తగా



చేపట్టిన జాతీయ రహదారుల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ శాఖ ఈఎన్‌సీ నయిముల్లా, ఆర్‌అండ్‌బీ శాఖ ఉన్నతాధికారులు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, శంకేశ్వరరెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ముత్తుకూరు శ్రీనివాసులు, టిఎన్‌ఆర్ రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి, ఎస్టీసెల్ కృష్ణ నాయక్, రామసుబ్బారెడ్డి, యనకండ్ల ఖాదర్, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి హెచ్.డీ కుమార స్వామితో మంత్రి టీజీ భరత్ భేటీ



**కర్నూల్ హాస్పిటల్ జనవరి 6 ప్రభాతవార్త:**
కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డీ కుమార స్వామి, ఉక్కు శాఖ కార్యదర్శితో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ సమావేశం అయ్యారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో ఆర్సెలార్ మిట్టల్‌కు ఐరన్ ఖనిజం సరఫరాపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి ఎంతో సానుకూలంగా స్పందించినట్టు మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఈ ఒప్పందం సులభతరం చేయడంలో సహకరించినందుకు కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమార్ స్వామికి.. భరత్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి డైనమిక్ నాయకత్వానికి, దార్శనికతకు ఈ ప్రగతి నిదర్శనమని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరిగేలా కృషి చేస్తామని టీజీ భరత్ చెప్పారు.

## 20 క్వింటాళ్ళ సీడ్ పత్తి దగ్ధం

**-రూ.20 లక్షలు నష్టం**

**రుద్రవరం, జనవరి 6, ప్రభాతవార్తః**
ఆరుగాలం చెమటోర్చి, కష్టించి పండించిన పంట చేతికి వచ్చి విక్రయించుకునే సమయంలో దాదాపు 20 క్వింటాళ్ళ సీడ్ పత్తి అగ్నికి అహుతి అయింది. దీంతో రైతుకు దాదాపు రూ.20 లక్షల వరకు నష్టం వాటిల్లింది. వివరాల్లోకి వెళ్లితే మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన సంజీవకుమార్ రైతు తనకున్న నాలుగు ఎకరాల పొలంలో రూ.6 లక్షలు పెట్టుబడి పెట్టి సీడ్ పత్తి సాగుచేశారు. పత్తిపంట పండి ఇంటివద్దకు చేర్చుకుని అమ్ముకోవడానికి సిద్ధం చేసి కళ్లంలో ఎండకు ఆరబెట్టి ఉంచారు. ఈసమయంలో గుర్తుతెలియని వ్యక్తి ధుమపానం సేవించి కళ్లంలో ఆరబెట్టిన పత్తిలో పడవేయడంతో మంటలు వ్యాపించి పత్తికాలిపోయిందని రైతు సంజీవకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. క్రాసింగ్‌సీడ్ పత్తిని ఎంతో కష్టపడి సాగుచేసి పండిచానని క్వింటా రూ.65 వేలకు అగ్రిమెంటు అయిందన్నారు. పంట దిగుబడి దాదాపు 20 క్వింటాళుకు పైనే వస్తుందన్నారు. పత్తి అంతా పూర్తిగా కాలిందని దీంతో దాదాపు రూ.20 లక్షల వరకు నష్టపోవాల్సి వచ్చిందని రైతు అవేదన వ్యక్తం చేశారు. పంట పూర్తిగా నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.





## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జెసి విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**

**నంద్యాల, జనవరి 6, ప్రబాతవార్తప్రతినిధి**
అధిక ప్రాధాన్యత నిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా చదివి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్జీదారనికి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ రసీదు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. పిర్యాదులు రీఓపన కావడానికి గల కారణాకు సంబందించి దాదాపు పది అంశాలపై అదికారులకు సూచనలు ఇచ్చారు. 24గంటలలోపల పరిష్కారించాల్సి న మూడు పిర్యాదులు 34రీఓపన్ అయిన 20సియంఓ కార్యాలయపు పిర్యాదులు ఇంకా బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న అర్జిలపై తక్షణమే స్పందించి క్లియర చేయాలని కలెక్టరు అదికారులను అదేశించారు. డిఈఓకార్యాలయానికి సంబందించి 24గంటల నుండి 48గంటల లోపల ఉన్న పెండింగు దరఖాస్తులన్నీ ఈ రోజే క్లియర్ చేయిలని లేని పక్షంలో బియాండ్ఎస్ఎల్ఏలోకి వెళ్లాయిన కలెక్టరు తెలిపారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటాలో 93 వేల మంది నమోదు కాలేదని నంద్యాల పట్టణంలోనే 21వేల మంది ఉన్నారని అదార్ లింక్ చేసి హౌస్ హోల్డ్ డేటాలో నమోదు కావాలని కలెక్టరు అదికారుకు సూచించారు. జేసి మాట్లాడుతూ బండిఅత్మకూరు పాములపాడు సంజామల మండలాలోపెండింగులో ఉన్న ఫ్రీ హోల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలోపరిశీలన నమోదు చేయాలని అర్డిఓ సంబందిత తహశీలుదారులను అదేశించారు.

**పిజిఆర్ యస్‌లో వచ్చిన కొన్ని అర్జిల సమస్యలు :** ఆళ్లగడ్డ మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తనకు జీవనాదారం ఏమి లేదని తనకు ప్రభుత్వం పించను మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టరుకు దరఖాస్తు సమర్పించారు. నందికోట్కూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు తన రెండు కాళ్లు పని చేయడము లేదని తాను ప్రస్తుతం వాకర్ సహాయంతో నడుస్తున్నానని ప్రభుత్వం ఇస్తున్న పించను కుటుంబ అవసరాలకు సరిపోవడము లేదని తనకు మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ కలెక్టరు దరఖాస్తు సమర్పించారు. నంద్యాల మండలం రైతు నగరానికి చెందిన షేక్ ఖజాబీకి సర్వే నెంబరు 113-2లో 3 ఎకరాల భూమిలో 30సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నారని నీ పేరు అన్‌లైన నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టరు దరఖాస్తు సమర్పించారు. జింకా ఈకార్యక్రమంలో 170 దరఖాస్తులు కలెక్టరు సమర్పించారు.

## రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిష్కరించండి

**: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ఆడిట్ చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**
రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఓర్వకల్లు మండలానికి సంబంధించి మండల సర్వేయర్ వద్ద 165 పెండింగ్ లో ఉన్నాయని, సర్వేయర్ ఏం చేస్తున్నారని కలెక్టర్ ఓర్వకల్లు తహసీల్దార్ ను ప్రశ్నించారు.. రెవెన్యూ సదస్సులు పూర్తికావచ్చాయి అయినా ఒక్క అర్జీ కూడా పరిష్కారం చేయలేదని, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. మద్దికెర మండలానికి సంబంధించి 81, ఎమ్మిగనూరు 130, పత్తికొండ 80, , కౌతాళం 98, పత్తికొండ 80, ఆలూరు111, ఆదోని 37, కర్నూలు 125, గోనెగండ్ల 59 పెండింగ్ ఉన్నాయని, అర్జీలను పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు.. రెండు రోజుల్లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ ఇంకా ఎటు టు వ్యూ ఆప్షన్ లో 53 పెండింగ్ ఉన్నాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.. సర్వే శాఖకు సంబంధించి లాగిన్ లో వచ్చిన అర్జీలను ఇంకా చూడలేదని, అలాగే డీఎస్ఓ, రిజిస్ట్రేషన్ శాఖల్లో కూడా పెండింగ్లో ఉన్నాయని, చూడడంలో జాప్యం చేయకూడదని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.. సీఎంవో ఫిర్యాదుల కు సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో, హౌసింగ్ పీడీ, ట్రెజరీ అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ కు సంబంధించి వచ్చిన అర్జీలను ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించి, సక్రమంగా పరిష్కారం అవుతున్నాయా లేదా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు ...వచ్చే సోమవారానికి ఆడిట్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అర్జీదారుల కొరకు ఏర్పాటు చేసిన వసతులను, దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన వీల్ చైర్స్ ను కలెక్టర్ పరిశీలించారు.

## జిల్లా కేంద్రంలో.. రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు

**: ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడండిజిల్లా కలెక్టర్**



**నంద్యాల, జనవరి 6, ప్రబాతవార్తప్రతినిధి**
కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వివిధ అభివృద్ధి అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి 15 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్ , జీరో టిడిఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి సచివాలయ సిబ్బందికి ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధ్రువీకరణ పత్రాలు నిర్ణీత గడువులోగా సంబంధిత వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈ కేవైసీ పూర్తి చేసి కంప్యూటరికరించేలా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు మూడు లక్షల మంది వస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడంతో పాటు, వైద్య శిబిరాలు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డ్యూటీ పాసులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారుల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్ ను జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పదవ తరగతి చదువుతున్న 22,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతిగృహానికి వెళ్లి స్టడీ మెటీరియల్ పపిణీ చేసి ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా ఆశీర్వదించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం నుండి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంలో 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలం ఉంటే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ

**ఆళ్లగడ్డ, జనవరి 6, ప్రభాతవార్తః**



సిఎం సహాయ నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మంజూరు చేసిన రూ.5,15,000 ల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సోమవారం తమ కార్యాలయంలో అందజేశారు. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మ్మికి రూ.61,000లు, ఆళ్లగడ్డ పట్టణానికిచెందిన మిద్దె నడిపి వుశేన్‌కి రూ.2,03,000లు, అమరావతి విజయకుమారికి రూ.80,000లు, రుద్రవరం మండలం ముత్తులూరు గ్రామానికి చెందిన సంఘ పుల్లయ్యకు రూ.1,39,000లు చాగలమర్రి పట్టణానికి చెందిన నీరుకట్టు నసీరాకు రూ.30,000ల చెక్కులను విడివిడిగా అందించారు. సిఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు తీసుకున్న బాధితకుటుంబాలు అందరు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు సిఎం నారా చంద్రబాబునాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కానిస్టేబుల్ సెలక్షన్స్ మెయిన్స్ పరీక్షకు 241 మంది ఎంపిక.

**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**
పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ బెటాలియన్ లో 3 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం 600 మంది అభ్యర్థులను పిలిచారు. 232 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 269 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 175 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 232 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్ (ఫైనల్) పరీక్షకు 6 వ



రోజు 241 మంది అర్హత సాధించారు. ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ టారిఫ్ అమలుపై ఏపిఈఆర్సి ప్రజాభిప్రాయ సేకరణ

**ఆదోని, జనవరి 6, ప్రభాతవార్త**



2025-26ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీ లు (టారిఫ్) ప్రతిపాదన లపై ఈ నెల 7,8,10వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్ర ణ మండలి (ఏపిఈఆర్‌సి) ప్రజాభిప్రాయ సేకరణ నిర్వ హిస్తున్నట్లు ఏపిఎస్పీ డిసిఎల్ డిఈ హరి, ఏడిఎ పురుషోత్తంలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపిఈఆర్‌సికి సమర్పించిన వార్షిక ఆదాయ, అవసరాల నివేదిక(ఏఆర్‌ఆర్)పై 7,8వ తేదీల్లో ఆదోని పట్టణంలోని డిఈ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు తమ అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసతుల స్థలాలకు భద్రత

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల,జనవరి 6,ప్రభాతవార్తప్రతినిధి :**
హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నివాసితుల స్థలాల భద్రతకు భరోసా కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ లో భాగంగా నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసుల స్థలాల భద్రత ఉత్తర్వుల ప్రతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులోని సర్వే నంబర్లు 2317, 2319, 2320, 2315, 2313 లలోని 49.40 ఎకరాలలోని 537 ప్లాట్ కు సంబంధించిన ప్లాట్లకు హౌసింగ్ బోర్డ్ నంబర్లు వేసుకొని భూ ఆక్రమణదారులు విక్రయాలు జరిపారన్నారు. ఇందుకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు రావడంతో హౌసింగ్ బోర్డు కాలనీలోని సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో ఉంచారన్నారు. వీటన్నింటిని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, మండల తాసిల్దార్ నుండి రికార్డులు తెప్పించుకొని సమగ్ర విచారణ జరిపి కలెక్టరేట్లోని సెక్షన్ సూపరెంట్, సిబ్బంది, జాయింట్ కలెక్టర్ ప్రతిపాదనల మేరకు సంబంధిత కాలనీవాసులకు నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించుకునేందుకు ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## శ్రీశైలంలో 11 నుండి సంక్రాతి బ్రహ్మోత్సవాలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి06,ప్రభాతవార్త**
మకర సంక్రమణ పుణ్యాకాలాన్ని పురస్కరించుకోని ఈ నెల 11వ తేది నుండి 17వ తేది వరకు సంక్రాంతి బ్రహ్మోత్సా వాలు ప్రారంభం కావడం జరుగుతుందని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు తెలిపారు.పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు సంప్రదాయాన్ని అనుసరించి శ్రీమల్లికారు ్జనస్వామివారికి ఏటా రెండుసార్లు అనగా మకర సంక్రమణం సందర్భంగా సంక్రాంతి బ్రహ్మోత్సా వాలు మరియు మహాశివరాత్రి సందర్భంగా శివారాత్రి బ్రహ్మోత్స వాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కన్నారు.11వ తేది అంకురార్పణ,ధ్వజారోహణ,12వ తేది భృంగివాహనసేవ,13వ తేది కైలాసవాహనసేవ,14వ తేది నందివాహనసేవ,బ్రహ్మోత్స వ కల్యాణం,15వ తేది రావణవాహన సేవ, 16వ తేది పూర్ణాహుతి,త్రిశూలస్నానం, సదస్యం,నాగవల్లి, ధ్వజావరోహణ,17వ తేది అశ్వవాహన సేవ (ఆలయ ఉత్స వం)పుష్పోత్స వం,శయనోత్స వం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఉత్స వాల సందర్భంగా ఈనెల 11వ తేది నుండి 17వ తేది వరకు ఆర్జిత మరియు ప్రత్యక్షపరోక్షసేవలైన రుద్రహోమం,చండీహోమం,మృత్యుంజయహోమం, గణపతిహోమం, (పరోక్షసేవ) శ్రీసుబ్రహ్మేణ్యేశ్వరస్వామివారి కల్యాణం మరియు శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణం, ఉదయాస్తమానసేవ, ప్రాతకాలసేవ,ప్రదోషకాలసేవ,ఏకాంతసేవలను నిలుపుదల చేయడం జరుగుతుందని అన్నారు.

## 2027 నాటికి కుష్టి వ్యాధి లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**




**నంద్యాల హాస్పటల్,జనవరి 6,ప్రభాతవార్త:**
2027 నాటికి కుష్టు వ్యాధి లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఆదిశగా అందరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా అన్నారు. కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎ.ఎన్.ఎం.లు, ఆశా వర్కర్లు చురుకుగా పాల్గొని కుష్టి వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్లో పిజిఆర్ఎస్లో భాగంగా కుస్టు వ్యాధి నిర్మూలన గోడ పత్రికలను కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు స్పర్శ లేని మచ్చలు, రాగిరంగు మచ్చలు,పొడి చర్మంపై బుడిపలు తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీఓలు చేయించుకునేలా ప్రోత్సాహించి వైద్య కేంద్రాలకు తీసుకురావాలన్నారు.సర్వేను హాతుబద్ధంగా నిర్వహించేందుకు 1611 బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్త్రీలలో అనుమానిత రోగులను గుర్తించేందుకు ఆశా వర్కర్లను, మగవారిలో కుష్టి అనుమానిత రోగులను గగుర్తించేందుకు మగ వాలింటీర్లను ఏర్పాటు చేశామన్నారు. కుష్టి వ్యాధి ఎలా వస్తుంది, అపోహాలు ఏమిటి రోగిని ఎలా ఆదరించాలి, వ్యాధి లక్షనాలు గుర్తించి సంపూర్ణ చికిత్స అంధించేందుకు వైద్య బృందాలు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 85 మంది కొత్త రోగులను గుర్తించి వారికి చికిత్స నిర్వమించడం జరుగుతుందన్నారు. గత పదేళ్ళలో 1757 మంది కుష్టి రోగులను గుర్తించి చికిత్సలు అందించడం ద్వారా కోలుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్.వెంకటరమణ, లెప్రీ ఎయిడ్స్,టిబి అధికారి డాక్టర్.శారధబాయి, పారా మెడికల్ ఆఫీసర్ ఈజుజుల్ హాక్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి కొడుకు అదృశ్యం

**కొత్తపల్లె, జనవరి 6, ప్రభాతవార్త:**





తల్లి కొడుకు అదృశ్యమైన ఘటన కొత్తపల్లె పోలీస్‌స్టేషన్‌పరిదిలో చోటుచేసుకుంది. కొత్తపల్లె ఎస్ఐ కేశవ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లె గ్రామానికి చెందిన అనుషా (22) ఆరు నెలలు వయస్సున్న తన కుమారుడు సూర్యవర్ధన్ ఆదివారం మధ్యాహ్నం నుంచి కనబడడం లేదని ఆమె భర్త నాగేశ్వర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తప్పిపోయినవారి అచూకి తెలిసిన వారు కొత్తపలె ్ల ఎస్ఐ సెల్‌నం.9121101185, మరియు ఆత్మకూరు రూరల్ సిఐ సెల్‌నం.9121101181 నంబర్లకు తెలియపరచాలన్నారు.

## ప్రమాదవశాత్తూ ఎస్సార్బీసీ కాలువలో పడిపోయిన సుమో



**బనగానపల్లె, జనవరి6, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం యాగంటిపల్లె రహదారిలో గల ఎస్సార్బీసీ కాలువలో ఓ సుమో పడిపోయింది. సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని తెలుగుపేటకు చెందిన జక్కు సురేష్ అనే వ్యక్తి బాలికల ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న తన కుమార్తె సాయిచంద్రికతోపాటు ఆమె స్నేహితులు ఐదు మందిని సుమోలో తీసుకువెలుతూ వారి స్పీకర్ పెట్టి పాటలు వినిపిస్తూ మద్యం మత్తులో వాహనాన్ని అతి వేగంగా అ జాగ్రత్తగా నడుపుతూ వాహనాన్ని కంట్రోల్ చేయలేక కాలువలోకి తీసుకువెళ్లాడు. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని సీఐ తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, స్థానికులు హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని సుమోలో ఉన్నవారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చారు.

## హోళగుంద నుండి ధణాపురం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

**– కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ**

**హోళగుంద,జనవరి 6,ప్రభాతవార్త :**
హోళగుంద నుండి ధణాపురం వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ అన్నారు. సోమవారం ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తలపెట్టిన ఒక్కరోజు పాదయాత్రలో ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా రోడ్లు కోసం పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ అధికారులు రోజు ఈ రోడ్డు గుండా ప్రయాణాలు చేస్తున్నారని వారికి చీమకుట్టినట్లు కూడా లేదని రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసినా కాంట్రాక్టర్లు ఎందుకు పనులు చేయడం లేదని ప్రశ్నించారు. చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలన్నారు. పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ,ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం నాయకులు హనుమంతు,నారాయణస్వామిలు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కొరకు పాదయాత్రతో ఆగిపోదని రాబోయే రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే నిరసన,నిరాహార దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గూళ్యం యల్లప్ప,హోళగుంద వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ కాసీంవలి,ఆదోని ఇంచార్జ రమేష్‌బాబు,సిపిఎం,సిపిఐ,ఎమ్మార్పీఎస్,విద్యార్థి సంఘం నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు

**– ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, జనవరి 6, ప్రభాతవార్త:** వెలుగోడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను ఏవో పవన్‌కుమార్, ఎంపీడిఓ మదుసూధన్‌రెడ్డి సందర్శించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని గుంతకందాల, వేల్పనూరు గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద శివన్న, శీలం వెంకటేశ్వర్లు తదితరులు ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగుచేసే కూరగాయాలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యను తగ్గించి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, ఈఓఆర్డీ మురారీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కోమల వినోలియా, ఎంఈఓ నాగబ్రహ్మయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

## వాల్మీకుల ఆరాధ్యదైవం శ్రీ వాల్మీకి మహర్షి..!

**– ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**ఆలూరు,జనవరి 6,ప్రభాతవార్త :** వాల్మీకుల ఆరాధ్యదైవం శ్రీ వాల్మీకి మహర్షి అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో ఉన్న శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయానికి స్టీల్‌గ్రిల్‌కు ఎమ్మెల్యే తనవంతుగా రూ.50వేలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి దేవాలయానికి తనవంతుగా విరాళం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాల్మీకులు ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని సూచించారు. ప్రతిఒక్కరు తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోళగుంద మండల కన్వినర్ షఫీవుల్లా,గజ్జహళ్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మిడుతూరు మండల ఐక్య సంఘం లీడర్ గుంటే పోగు శ్యామలమ్మ మృతి..

**మిడుతూరు జనవరి 6 ప్రభాతవార్త:**



మిడుతూరు మండల ఐక్య సంఘం అధ్యక్షురాలు గుండెపోగు శ్యామలమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఈమె రెండు సంవత్సరాలుగా మండల ఐక్యసంఘం అధ్యక్షురాలుగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటు న్నారు. అయినా ఆమె కొలుకోలేక మృతి చెందారు. దీంతో ఏపీఎం సుబ్బయ్య తన సిబ్బందితో కలసి శ్యామలమ్మకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. రెండు సంవత్సరాలుగా ఆమె అందరితో కలిసి మెలిసి ఉంటూ సంఘాల అభివృద్ధికి కృషి చేశారని సిబ్బంది కొనియాడారు. మండల ఐక్య సంఘం సిబ్బంది అంబమ్మ, గాంధీ, కృష్ణారెడ్డి ,నాగన్న ,స్వామన్న,రమణమ్మ ,అనిత ,యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది సీనియర్ అసిస్టెంట్‌లకు ఏవోలుగా పదోన్నతి



**కర్నూలు రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 8 మందికి పరిపాలన అధికారులుగా పదోన్నతి కల్పించినట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి నాసర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ యాజమన్య పరిధిలో ఖాళీగా ఉన్న ఏవో పోస్టులకు అర్హత మరియు సీనియార్టి ఉన్న సీనియర్ అసిస్టెంట్‌లకు జిల్లా పరిషత్ అధ్యక్షులు యర్రబోతుల పాపిరెడ్డి జడ్పీ సిఈఓ కౌన్సిలింగ్ నిర్వహించి మొత్తం 8 మందికి పదోన్నతి కల్పించారు. ఏఓలుగా పదోన్నతి పొందినవారిలో కొందరు ఎన్ భాగ్యలక్ష్మీ ప్యాపిలి మండల ప్రజా పరిషత్, ఎం నాగరాజస్వామి పెద్ద కడబూరు మండల పరిషత్‌కు, బిఎల్ భరిణికుమారి కోవెలకుంట్ల మండల పరిషత్‌కు, ఎంజి నాగేంద్రకుమార్ పగిద్యాల, సి శ్రీరాములు అవుకు, ఎస్ అబ్దుల్ అలం బాష డోన్ మండలంకు, వి రవీంద్రబాబు హాలహర్వి, ఎస్ హేమలత డ్వామా కర్నూలుకు పదోన్నతి పొందినవారిలో ఉన్నారని తెలిపారు.

## ఓటర్ల తుది జాబితా ప్రచురణ

**–డిఆర్వో రాము నాయక్**

**నంద్యాల, జనవరి 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ప్రత్యే క ఓటర్ల సవరణ కార్య క్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవిన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. సోమవారం డిఆర్వో చాంబర్‌లో తుది ఓటర్ల జాబితా ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈసందర్భంగా డిఆర్వో రాము నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో 1629 పోలింగ్‌స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 6,81,581 మంది, మహిళా ఓటర్లు 7,10,193 మంది, ఇతరులు 262 మంది ఉన్నారన్నారు. అన్నినియోజకవర్గాల పోలింగ్‌స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితా విడుదల చేసి ప్రదర్శిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి తరుపున నాగశివసాయి సందీప్, సిపిఎం తరుపున పి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ తరుపున రియాజ్ బాష, టిడిపి తరుపున శివరామిరెడ్డి, ఎన్నికల విభాగపు సూపరింటెండెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సశ్యరక్షణతో మిరప.ఉల్లి పంటలలో అధిక దిగుబడులు సాధ్యం

**గోనెగండ్ల జనవరి 6 ప్రభాతవార్త :** సమగ్ర సశ్యరక్షణ చర్యలు పాటించడం ద్వార ఉల్లి,మిరప పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఎమ్మిగనూరు ఉద్యానవనశాఖ అధికారి శ్రీవాణి అన్నారు.సోమవారం మండల కే ంద్రమైన గోనెగండ్లలో ఉల్లి,మిరప పంటలను సాగు చేసిన రైతులకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీవాణి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉల్లి,మిరప పంటలు అధిక పెట్టు బడులతో కూడిన పంటలు కావున రైతులు సమగ్ర సశ్యరక్షణ చర్యలు తీసుకుంటేనే అదిక దిగుబడులు వచ్చి రైతులకు లాభాలు వస్తాయని లేక పోతే రైతులు ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు.మిరప,ఉల్లి,పంటలలో వచ్చు తెగుళ్లు,పురుగులు,మరియు తెల్లదోమ,పచ్చ దోమ,మొదలైన వాటి నివారణ గురించి రైతులకు సమగ్రంగా వివరించారు.సలహాలు,సూచనలు అవపరమైన రైతులు స్థానిక వీఏఏ,వీహెచ్ఏలను సం ప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి,షఫి,వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ముమ్మరంగా కొనసాగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులు

**: మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మహానంది రాజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ**



**ఆత్మకూరు,జనవరి06,ప్రభాతవార్త:**
శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపధ్యంలో ఆత్మకూరు మండల పరిధిలోని బాపణంతాపురం, సిద్దాపురంతో పాటు పలు గ్రామీణ ప్రాంతాలలో సీసీ రోడ్లు, నిర్మాణ పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సోమవారం టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, పిన్నాపురం టిడిపి సీనియర్ నాయకులు మహానంది రాజేంద్రారెడ్డి, కాంట్రాక్టర్ రాంభూపాల్‌చౌదరిల ఆధ్వర్యంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ముందుగా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం దాదాపు రూ.20కోట్లకు పైగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారన్నారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి ఎంఎల్ఏ బుడ్డాతోనే సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిద్దాపురం గ్రామ సర్పంచ్ వెంకటరమణ, బాపణంతాపురం సర్పంచ్ గ్రందివేముల దరగయ్య, టిడిపి నాయకులు ఎస్తేరయ్య, బాపణంతాపురం బాబురావు, లాయర్ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, టిడిపి మండల ఉపాధ్యక్షుడు.. శివ ప్రసాద్ రావు, నాయకులు వెంకయ్య కోటేశ్వరరావు మనోహర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కార్పోరేషన్ ద్వార యువతి,యువకులకు స్వయం ఉపాధి



**గోనెగండ్ల జనవరి 6 ప్రభాతవార్త :** కురువ,కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ద్వార చదువుకున్న యువతి,యువకులకు స్వయం ఉపాధి శిక్షణ ద్వార ఉపాధి అవకాశాలు కల్పించేందకు కృషి చేస్తామని కురువ,కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కురవ రామకృష్ణ అన్నారు.సోమవారం విజయవాడలోని గొల్లపూడి ప్రాంతంలో ఉన్న బీసీ భవన్ అవరణంలో కురువ,కురుబ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్‌గా అధికారుల సమక్షంలో అధికారికంగా ప్రమాణా స్వీకారం చేశారు.సోమవారం నుంచి రాష్ట్ర డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేషన్ ద్వార కురుబ కుల ప్రజల అభివృద్ది కి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. యువతకు,యువకులకు ఉపాధి కల్పించడంలో ప్రధాన భూమిక పోషిస్తానన్నారు.గొర్రెల పెంపకం,ఉన్ని పరిశ్రమ అభివృద్ధికి ఇతర పారంపర్య వృత్తులకు పునాది వేసేలా పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తాన్నారు.ప్రభుత్వం అందిస్తున్న రుణాలు,ఉపాధి కార్యక్రమాలు కురవ కులస్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు,కురువ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రూ.15వేలు పించన్ తీసుకుంటున్న పెన్షన్ దారుల విచారణ

**గోనెగండ ్ల జనవరి 6 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలోని కదలేక మంచ ంకు పరిమితమైన రోగులకు వచ్చే పించన్ లబ్ధిదారుల సర్వేలు సోమవారం మండలంలో జరుపుతున్నట్లు సర్వే బృందం సభ్యులు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి,డాక్టర్.కళ్యాణ్ తెలిపారు.ప్రభుత్వం మంచంకు పరిమితమై ఉన్న రోగులకు నెలకు రూ.15వేలు పించన్ అందజేస్తుంది.దీన్ని కొన్ని గ్రామాలలో తప్పుదోవ పట్టింరని పిర్యాదులు అందడంతో సోమవారం వారు గోనెగండ్ల మండలంలోని బైలుప్పల,గోనెగండ్ల,వేముగోడు, చిన్నమరివీడు, తిప్పనూరు,అలువాల,ఒంటెడుదిన్నె,పెద్దనేలటూరు,కున్నూరు,తదితర గ్రామాలలో పర్యటించి మంచంకు పరిమితమై ఉన్నారా లేదా,అని విచరణ చేశారు.మండల వ్యాప్తంగా 18 మంది నెలకు రూ.15 వేలు పించన్ తీసుకునే వారు ఉన్నట్లు తెలిపారు.సర్వేలు చేసి వాస్తవాలను ప్రభుత్వంకు నివేదిక అందజే స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణిమంజరి,పంచాయతీ కార్యదర్శి సతీష్,వెంకటేశ్వర్లు, డాక్టర్.రుక్సాన,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## హైవే రోడ్డుపై బొల్లవరం రైతులు ఆంధోళన

**నందికొట్కూరు,జనవరి 6,ప్రభాతవార్త:** తమ పొలాలకు వెళ్ళకుండా నేషనల్ హైవే 340సి డివైడర్ల వేయడాన్ని నిరసిస్తూ రైతులు జాతీయ రహాదారిపై ఆంధోళనకు దిగారు. సోమవారం ఉదయం 10.బొల్లవవరం గ్రామానికి చెందిన రైతులు మూకుమ్మడిగా ఎడ్ల బండ్లతో సహా హైవే వద్ద ధర్నా చేపట్టారు. ఈ సంధర్భంగా రైతులు మాట్లాడుతు తమకు బొల్లవరం నుండి వీపనగండ్ల వరకు దాదాపు 1800 ఎకరాల పొలం ఉందని పూర్వ కాలం నుండి ఇదే రస్తా నుండి పొలాలకు వెళ్ళి సాగు చేస్తున్నామని, హైవే రోడ్డు వేసే సమయంలో మా పొలాలకు రస్తా వేయాలని పనులను అడ్డుకున్నామని అయితే అధికారులు, కాంట్రాక్టర్ బ్రిడ్జివేసి రహాదారి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు దారి లేకుండా చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీనిపై ఎంత వరకు అయిన పోరాడుతామని రైతులు తెలిపారు. తమ పొలాలకు వెళ్ళాలంటే 2 కి.మీ.చుట్టు తిరిగి వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ధర్నా చేయడంతో హైవేపై ట్రాఫిక్ స్థంభించింది. పోలీసులు, హైవే సిబ్బంది రైతులతో చర్చించి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని తెలుపడంతో రైతులు శాంతిస్తూ రహాదారి ఏర్పాటు చేయకుంటే తిరిగి జాతీయ రహాదారిపై ఆంధోళన చేపడుతామని వారు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుండి కాపాడండి

**ఉయ్యలవాడ, జనవరి 6, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండల పరిధిలో ఆర్ జమ్మలదిన్నె గ్రామంలో ఉన్న ప్రాధమిక పాఠశాలను కొందరు వ్యక్తులు అక్రమంగా అక్రమించుకుంటున్నారని వంగల సుబ్బారెడ్డి తండ్రి గంగిరెడ్డి తెలియజేశారు. జమ్మలదిన్నె గ్రామంలో వున్న ప్రాధమిక పాఠశాల స్థలాన్ని అదే గ్రామానికి చెందిన ఫీల్టర్ నీరు విడిచే వెంకటేశ్వర్లు అక్రమంగా అక్రమించుకున్నారు. తనకు సంబంధించిన గొర్రెలను పాఠశాల అవరణలో మెపుకుంటూ వంటగదిని తనకు ఇష్టం వచిచనట్టు వాడుకోవడం జరుగుతుందని వెంకటేశ్వర్లును ఏవరైనా అడిగితే వారిపై గొడవకు వెళ్తున్నారని వీటన్నిం టిని వెంటనే అపాలని వంగల సుబ్బారెడ్డి మండల తహశీల్దార్ శ్రీనివాసులుకు ఆర్జీ సమర్పించారు. శ్రీనివాసులు స్పందించి ఇటువంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా చూస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పరిపాలన అధికారి ఉమా మహేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి

**హోళగుంద,జనవరి 6,ప్రభాతవార్త**
వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి సోమవారం చిప్పగిరి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తకు జిల్లా ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే విరుపాక్షి,ఆయన సోదరుడు వెంకటేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ పదవులు,సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్లు,కోకన్వినర్లు,జడ్‌పిటిసిలు,వైసిపి సీనియర్ నాయకులు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,బివిఆర్ అభిమానులు,వైసిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ విలేకరి మృతి నివాళీలు అర్పించిన మంత్రి

**నంద్యాల హాస్పటల్,జనవరి 6,ప్రభాతవార్త:** సుధీర్ఘ కాలంగా నంద్యాల ఈనాడు విలేకరిగా పనిచేసిన మాజీ విలేకరి రవి (62) అకస్మికంగా సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పార్థీవ దేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రవి మృతి తీరని లోటని ఆయన పత్రికా రంగంలో బాగా రాణించాడని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. అలాగే రామకృష్ణ విద్యా సంస్థల అధినేతత జి.రామకృష్ణారెడ్డి, ఎల్.నందనకుమార్, గిరి, కృపాకర్,జోసఫ్, జి.సుబ్బరాయుడు, బాస్కర్ ఘనంగా నివాళీలు అర్పించారు.

## ఆదోనిలో మార్పు, అభివృద్ధి అంటే ఇదేనా...

**– మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్**




**ఆదోనిలీగల్, జనవరి06, ప్రభాతవార్త;** ఆదోనిలో మార్పు, అభివృద్ధి అంటే ఇదేనా అని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఆదోనిలో మార్పు తీసుకొస్తా మని, అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని గొప్పలు పలికిన కూటమి నాయకులు నేడు భూకబ్జాలు, ఆధార్ కార్డు మ్యాపింగ్, బతికున్నా చనిపోయినట్లుగా సర్టిఫికెట్‌లు పొందడం వంటివేనా అని ప్రశ్నించారు. ఆదోనిలో ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఆదోని అంటేనే ప్రశాంతతకు నిలయమని, కూటమి హయాంలో భూకబ్జాల వంటి వాటిపై ప్రజలు విస్తు పోతున్నారన్నారు. ఆదోని నియోజకవర్గంలో రోజుకొకటి చొప్పున ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఆదోని ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. రైతులు తమ భూములను వారానికి ఒకసారి అడంగళ్, సబ్ రిజిస్టర కార్యాలయంలో చెక్ చేసుకోవాల్సిన పరిస్థితులు రావడం అన్యాయమన్నారు. ఆధార్ కార్డుల మ్యాపింగ్, బతికున్నా చనిపోయినట్లుగా డెత్ సర్టిఫికెట్‌లు సృష్టించి ఎకరాలకు ఎకరాలు భూ కబ్జాలకు పాల్పడుతు న్నారన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇటీవల కోట్లాది రూపాయలు విలువ చేసే 6.51 ఎకరాల భూమిని భూ యజమాని డెత్ సర్టిఫికెట్ సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గత కొన్ని నెలల క్రితం ఎస్‌కేడీ కాలనీలో ప్లాట్ విషయంలో కూడా ఇలాంటిదే జరిగింద న్నారు. భూకబ్జాలకు పాల్పడే వారిపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆస్తులను కాపాడాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో బాధితులకు అండగా నిలిచి పోరాడతామ న్నారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాబాషా, పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, నాయకులు మురళీరెడ్డి, చిరంజీవి, శ్రీనివాసులు, మదిరె వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక

**కర్నూలు విద్య, జనవరి 6, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మరియు తిరుపతి బ్రహ్మణ సమాజం వారి ఆధ్వర్యంలో 16-02-2025 ఆదివారం ఉదయం 9 గంటల నుంచి శ్రీవైఖానస కళ్యాణమండపం బైరాగి పట్టె తిరుపతి నందు రాష్ట్రస్థాయి బ్రహ్మణ వివాహ పరిచయ వేదిక జరుగును. రాష్ట్రంలో వివాహంకు సిద్దంగా ఉన్న బ్రహ్మణ వధూవరులందరు పై వివాహ వేదికలో తమ పేర్లను నమోదుచేసుకొని మీ యొక్క కళ్యాణములు జరుపుకోగలరని ఆశిస్తు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలో ఉన్న బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య అనుబంధ సంఘాలు ఈ వివాహ వేదికను వినియోగించుకోవాలని కోరుతున్నాం

## వాల్మీకి మహర్షి దేవాలయం స్టీల్ గ్రిల్‌కు రూ.50వేలు విరాళం

**– ఎమ్మెల్యే దాతృత్వాన్ని అభినందించిన నాయకులు**

**చిప్పగిరి,జనవరి 6,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం గజ్జహళ్లి గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ స్టిల్‌గ్రిల్‌కు తనవంతుగా రూ.50వేలు విరాళం ఇచ్చినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి విలేకర్లకు తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నివాస గృహంలో గజ్జహళ్లి గ్రామపెద్దలకు రూ.50వేలు అందచేశారు. ఈ సందర్భంగా హోళగుంద మండల ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే విరుపాక్షి దాతృత్వం వెలకట్టలేనిదని కొనియాడారు. సామాన్య మానవునిగా ఎమ్మెల్యే ఉంటూ దైవకార్యాలకు,శుభకార్యాలకు,విద్యార్థుల చదువులకు తదితర వాటికి తనవంతుగా సహాయ,సహకారాలు నియోజకవర్గంలో అందిస్తూ మానవత్వాన్ని అంచలంచెలుగా చాటుకుంటున్నారని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షిని శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హోళగుంద మండల కన్వినర్ షఫీవుల్లా,గజ్జహళ్లి గ్రామపెద్దలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు,బివిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఆస్పరి,జనవరి 6,ప్రభాతవార్త :** మోడల్ స్కూల్‌లో విద్యార్థిని,విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రవి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో తహశీల్దార్ శివశంకర్ నాయక్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి మోడల్ స్కూల్‌లో 6,7వ తరగతి విద్యార్థులకు సక్రమంగా తరగతులు నిర్వహించడం లేదని ఆరోపించారు. మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు విద్యార్థులకు తాగడానికి మంచినీరు సరైన సదుపాయం కల్పించడం శోచనీయమన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారని తెలిపారు. కనీసం హాస్టల్‌లో విద్యార్థులు స్నానం చేయడానికి కూడా నీరు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వినోద్,మండల అధ్యక్ష,కార్యదర్శులు తరుణ్,మహేంద్ర,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేజరు పంచాయితీలో అయన చెప్పిందే వేదమా? సర్పంచు ఉన్నా.. లేనట్లేనా..!?

**కోవెలకుంట్ల,జనవరి 6,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల, మేజరు గ్రామ పంచాయితీలో సర్పంచు ఉన్నా అన్ని తానై ఉపసర్పంచు వ్యవహరిస్తున్నారని పట్టణ తెలుగు దేశం పార్టి టౌన్ అద్యక్షులు పెనుగొండ రాజశేఖరు, ప్రముఖ లాయరు శ్రీకాంత్, తెలుగు దేశం నాయకులు కర్రిమద్దెల మురళి, కర్రిమద్దెల నాగేంద్ర కట్టుబడి కుళాయి, డాబా మోహన్‌రెడ్డి వాసగిరి నాగేంద్ర, మోహన్‌రెడ్డిలు అరోపించారు. సోమవారము స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల మేజరు పంచాయితీలో పేరుకే సర్పంచు అంతా ఉపసర్పంచు పెత్తనము చెల్లాయిస్తున్నాడని తెలుగు తమ్ముళ్లు పెనుగొండ.రాజశేఖరు, కర్రిమద్దెల.మురళీ, లాయరుశ్రీకాంత్‌లు అరోపించారు. ముఖ్యంగా అయన సర్పంచును పక్కన పెట్టి గ్రామపంచాయితీ అఫీసులో అన్నీ అయనై వ్యవహరించడము నిజం కాదా? మీరు గ్రామ పంచాయితీ పనుల్లో ఏఏ వార్డులలో ఎంత మంది వార్డు సభ్యులకు ఎన్ని పనులు ఇచ్చారని ప్రశ్నించారు.భవన నిర్మాణానికి వచ్చే అనుమతులల్లో అందరికి ఒకే విదముగా ఫీజులు వసూలు చేశారా? మీకు కావల్సిన వారికి ఒకంకంగా మిగిలిన వారికి మరో రకముగా వసూలు చేశారని అరోపించారు. అలాగే ఈఓ చేయల్సిన పనుల్లో మీరు ఎ ందుకు జోక్యచేసుకుంటున్నారని ఉపసర్పంచును వారు ప్రశ్నించారు అలాగే మీ మాట వినలేదని ఎంతోమంది విఆర్‌ఓలను ఈఓలను బదలీ చేయించారని అరోపించారు. అలాగే ఇందిరమ్మ కాలనీ, యల్‌యం కాంపౌండు లాంటి ఎస్సి,బిసి, కాలనీలకు కనీస వసతులు కల్పించలేదని అరోపించారు.యస్‌అర్‌బిసి జగనన్న కాలనీల్లో మీ బందువులకు బినామీలకు పట్టాని ఇప్పించారని కాని బీదలకు ఇప్పించలేదని కనీసము మీ అఫీసుల్లో పని చేసే వాళ్లకి కూడా ఇప్పించా లేదని అరోపించారు. ఇప్పుడు మీరు వున్న కాలనీ జిపికి ఎంత భూమి రిజిష్టరు చేయించారని ప్రశ్నించారు.అలాగే ఇపుడు ఈఓర్డిగా పని చేస్తున్న ప్రకాశ్‌నాయుడును తన్ని తరిమి వేసింది నిజం కదా? అలాగే బాలాంజనేయులు సార్ మీ మాట వినలేదని 6 నెలలకే బదలీ చేయించారని అరోపించారు. ముఖ ్యంగా ఉద్యోగుల అత్మసైర్యం దెబ్బతీసే విదముగా భయపెట్టి పనులు చేయించలేదని అరోపించారు.ఉపససర్పంచుగా ప్రతి శిలాపలకపై మీ పేరు వేయించుకున్నారుఒక్కర అదికారి పేరైనా వేశారా?మీ సొంత నిదులేమి పట్టెలేదని అరోపించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారము సర్పంచు పేరున శిలాపలక వేస్తారు అన్ని చోట్ల మీ పేరు ఎందుకని అరోపించారు. గ్రామాబివృద్ది కొరకు పాటు పడే వ్యక్తి అయితే సర్పంచుకు,ఈఓకు ఏ నాడైన స్వేచ్ఛ కల్పించారా అని ప్రశ్నించారు. వారికి స్వే ఇస్తే తెలుగు దేశం పార్టి తరుపున మేము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి కూడా ఈఓకు గ్రామాబివృద్ది కొరకు పని చేయాలని అదేశాలు జారీ చేశారు మంత్రి అదేశాల ప్రకారమే ఈఓ పని చేస్తున్నారు.వివాదాలు సృష్టించకుండా గ్రామాబివృద్దికొరకు అందరము కలిసి శ్రమిద్దామని పిలుపు నిచ్చారు.

# పట్టుబడ్డ అక్రమ ఇసుక నిల్వలను .. అనుమతిల్లేకుండా తరలింపు ..!

**- సీజ్ చేసిన ఇసుక తరలింపుకు బాద్యులైన వారిపై శాఖ పరమైన చర్యలుంటాయి**

**- డిప్యూటీ తాహశీల్దార్ వివరణ**

**కోడుమూరు,జనవరి 6, ప్రభాతవార్త ః**



ఆన్‌లైన్ అనుమతుల్లేకుండా కోడుమూరు నుంచి గూడూరుకు వెళ్లే రహదారి పక్కన అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 740 టన్నుల ఇసుక డంపులను కోడుమూరు సి.ఐ తబ్రేజ్,స్థానిక రెవెన్యూ,మైనింగ్ అధికారులు గురి ్తంచి ఆ ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలతో ఉంచిన విషయం తెలిసిందే. అలాగే అదే రహదారిలోనే మరో చోటైన బిఎస్‌ఎన్ కార్యాలయం,ట్రాన్స్‌కో కార్యాలయాల సమీపంలో కూడా భారీగా అక్రమంగా ఇసుక నిల్వలను డంపు చేశారు. ఈ నిల్వలను మూడు శాఖల అధికారుల దాడులతో అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసిన విషయం విదితమే. అయితే ఈ భారీ ఇసుక డంపులు ఎవ్వరి ప్రమేయంతో నిల్వ చేశారు.., లేదా.. ఇక్కడి నుంచి మరే ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఇసుక మాఫియా ఏదైనా పన్నాగం పన్నిందా.. లేక కాంట్రాక్టర్ పనా... అనే విషయాలు వెలుగు లోకి రావాల్సి ఉంది. అయితే వీటిపై అధికారులు అక్రమ ఇసుక దొరికిందని గుర్తించారు తప్ప ఆ ఇసుకపై అక్రమార్కులెవ్వరనే వాటిపై ఎలాంటి విచారణ చేయలేక అంతటితోనే తమ పనిని ముగించుకున్నారేది తెలుస్తోంది. ఏది ఎద్దైతేనేం సీజ్ చేసిన ఇసుకను అదే స్థలం పక్కన జరిగే కల్వర్టు పనికి గత వారం రోజుల నుంచి ఒక కాంట్రాక్టర్ ఇసుక నిల్వలను అనుమతిల్లేకుండా యథేశ్ఛగా వినియోగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంచే చేను మేసిందనే చందాన పట్టుబడిన ఇసుక పక్కదారి పట్టిందనే చెప్పాలి. అధికారుల ప్రమేయంతో సీజ్ చేసిన ఇసుకను వాడాలంటే మరో అధికారి అనధికారంగా ఇచ్చిన అనుమతితో ఇసుకను వినియోగించారనే విషయాలు తెరపైకి వచ్చాయి. ఇది ఇలా ఉండగా సీజ్ చేసిన ఇసుక తరలింపుకు ఏ అధికారి ప్రమేయంతో ఆ పనికి పూనుకొని తప్పుచేశాడు .. ఆ తప్పుపై ... ఏ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తారో అనే విషయాలు ధర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

**సీజ్ చేసిన ఇసుకను అనుమతుల్లే కుండా వినియోగించిన విషయంపై విచారణ చేయిస్తాం ః** కోడుమూరులో అధికారులకు పట్టబడ్డ అక్రమ ఇసుక నిల్వలను అనుమతుల్లే కుండా ఇసుకను తరలించిన కోనంపై విచారణ చేయిస్తామని డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు తెలిపారు. విచారణలో తరలింపుకు బాద్యులైన వారిపై చర్యలు తీసుకంటామని సమాధానమిచ్చారు.

# ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి..!

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని,జనవరి 6,ప్రభాతవార్త**

పిజిఆర్‌ఎస్‌లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగ నాణ్యతగా వేగవంతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్‌ఎస్‌లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో సమస్యలను బియాండ్ ఎస్‌ఎల్‌లోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు,వేణుసూర్య,డిఎల్‌పిఓ నూర్జహాన్,గృహ నిర్మాణ శాఖ ఎగ్జికూ ్యటివ్ ఇంజనీర్ రవికుమార్,డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి,ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# అచ్చోటనే .. ఇద్దరు దంపలిద్దరు దుర్మరణం... నేడొకరు మృతి

**- పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**

**- సంఘటనా స్థలానికి చేరుకున్న కోడుమూరు సి.ఐ ,ఎస్.ఐ**

**కోడుమూరు,జనవరి 6, ప్రభాతవార్త ః**



కోడుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దంపలిద్దరు మృతి చెందిన సంఘటనను మరువకముందే అదే ప్రాంతంలోనే సోమవారం రాత్రి మరోకరు కోడుమూరు పట్టణానికి చెందిన సప్పోగు విజయ్ (55)లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం మృతుడు విజయతో పాటు భార్య సంతోషమ్మ, బంధువులతో కలిసి కర్నూలు పెద్దాసుపత్రిలో వారి బందువు ఒకరు మృతి చెందాడు. ఆసుపత్రిలో చనిపోయిన వ్యక్తిని చూసేందుకు కోడుమూరులోని అద్దె కారులో కర్నూలుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కోడుమూరుకు బయల్దేరి వస్తుండగా వారి కారుకు కొత్తురు గ్రామానికి చేరుకుంటుండగానే ప్రాణాంతకంగా మారిన ప్రాంతంలో కారుకు కుక్క అడ్డం రావడంతో ఆ కుక్కను తప్పించబోయి కారు బొల్తా పడింది. దీంతో కారులో ప్రయాణం చేస్తున్న సప్పోగు విజయ్ అక్కడికక్కడే మృతి చెందగా, భార్య సంతోషమ్మకు, మరో నల్గురికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం గాయాలైన వారిని వైద్యం కోసం కర్నూలు ప్రభుత ్వ ఆసుపత్రికి తరలించి అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# పౌర గుర్తింపు సర్వే త్వరగా పూర్తిచేయాలి

**కర్నూలు మున్సిపల్, జనవరి 6, ప్రభాతవార్తః**



ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరిగతిన గుర్తించి వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సచివాలయ సిబ్బందిని అదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యే ్యక అధికారులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వివిధ రకాల ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదుకాని పౌరులు నగరంలో దాదాపు 47,700 మంది వరకు ఉన్నారని వారి వివరాలు ప్రభుత్వం అయా సచివాలయాలకు పంపించనున్నారు. వారిని గుర్తించి తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు సిబ్బంది ధృవీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

**-ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**జూపాడుబంగ్లా, జనవరి 6, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి తసహాయనిధితో ఎంతో మంది పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామానికి చెందిన చిన్న ముంతల శిరోమణికి మంజూరైన రూ.81 వేలు సిఎం రీలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే సోమవవారం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం సహానిధి వరంలాంటిదన్నారు. ఎంతో మంది పేదలు అధునాతన వైద్య సేవలను పొంది సిఎం సహాయ నిధి ద్వారా చేయూతను అందుకుంటున్నారన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేటర్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమం త్రి సహానిధి అండగా నిలుస్తుందన్నారు, రాష్ట్రం ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా కింద కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు. మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ చికిత్స పొందిన భాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహానిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహానిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారనారు. ఈ కార్యక్రమంలో తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఓ గోనిక ృష్ణ, ఎపిఎం అంబమ్మ, టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంధ్రనాడజ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్, టిడిపి మండల కన్వీర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, టిడిపి నాయకులు రమణారెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి వర్గీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది..!

**- ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి**



**పెద్దకడుబూరు,జనవరి 6,ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి నాయకులు విజయ్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి బివి మోహన్‌రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన హనుమంతరెడ్డి మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు పెద్దకడుబూరు రావడం జరిగిందని తన తండ్రితో సంబంధం ఉన్న ప్రతి టిడిపి నాయకుడిని గుర్తు పెట్టుకుంటానని గతంలో ఆయన చేసిన అభివృద్ధి మండలంలో ఇప్పటికీ స్పష్టంగా కనబడుతుందన్నారు. నియోజకవర్గం వేరైనా తాను పెద్దకడుబూరుకు వస్తే తన తండ్రి అనుచరులు తనకు ఘనస్వాగతం పలికినందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సి వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పిన విధంగా మరియు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వర్గీకరణ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఏ వర్గానికి అన్యాయం జరుగకుండ ఎస్సి వర్గీకరణ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బివి అనుచరులకు టిడిపిలో అన్యాయం జరుగుతుందని తన దృష్టికి తెచ్చారని మంత్రాలయం టిడిపి ఇంచార్జ రాఘవేంద్రరెడ్డితో మాట్లాడి ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. టిడిపి నాయకులు ఎల్ హనుమంతరెడ్డి,ఏసేపు, విజయ్‌కుమార్, దశరథరాముడు,ఈరప్ప నాయుడు,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్ క్లాస్ రూమ్ ప్రారంభం

**: ప్రారంభించనున్న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్**

**: పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**

జనవరి 8వ తేదీ లోపు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు. సోమవారం స్థానిక సుంకేసుల రోడ్డు లో ఉన్నటువంటి మున్సిపల్ కౌన్సిల్ హాల్ పైన వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కొరకు జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9వ తేదిన రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి వర్యులు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించనున్నారన్నారు. వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కి సంబంధించి పెండింగ్ లో పార్టిషన్, సీలింగ్, ఇంటర్నెట్ సదుపాయం, కంప్యూటర్ ల ఏర్పాటు తదితర పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాలల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు బోధనకు వీలుగా ఇంటర్నెట్ కనెక్షన్, స్పీడ్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా విద్యా శాఖ అధికారి పాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తుల దర్శనంకు పెద్దపీట

**: ఈఓ శ్రీనివాసరావు**

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి06, ప్రభాతవార్త**



శ్రీశైల మల్లన్న దర్శనార్థం తరలివచ్చే సామాన్య భక్తులకు దర్శనం కల్పించే విధంగా వారికి ఎక్కువ సమయం వెచిఉండకుండా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం త్వరితగతిన ఉండే విధంగా పెద్దపీట వేయడం జరిగిందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాది కారి యం.శ్రీనివాసరావు సోమవారంనాడు స్పష్టం చేసారు. సామాన్య భక్తులు ఎక్కువ సమయం కంపార్ట్‌మెంట్లలో వేచిఉండడం,అ సౌకర్యంగా ఉండడం వైదిక కమీటి వారి దృష్టికి తీసుకుపోవడం,క్షేత్రసిబ్బంది, పర్యవేక్షులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఉదయం,సాయంత్రం రెండు స్లాట్లు మాత్రమే గతంలో ఉన్నా టికేట్ల స్థానంలో ఉదయం,సాయంత్రం వేళల్లో ఆన్‌లైన్ టికేట్లు మాత్రమే స్పర్శదర్శనంకు ఇవ్వడం ద్వారా సామాన్య భక్తులు ఎవ్వరు కూడా తమ సమయాన్ని వృదా చేసుకోకుండా దర్శనం చేసుకోవాడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతంకు మహాశివరాత్రి,ఉగాది పర్వదినాలు ఉన్న నేపథ్యాంలో ఇదే విధమైన నిర్ణయాలు కొనసాగుతాయని చెప్పారు.తదుపరి భక్తుల నుండి,వైధిక కమీటి నుండి వచ్చే సూచనలన్నింటిని సమన్వయం చేసుకోని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.సామాన్య భక్తుల మనోభావాలు, వారి యొక్క దర్శనం ఎక్కువ సమయం తీసుకోకుండా ఉండేందుకు మాత్రమే ఈ నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని భక్తులందరిని కోరడం జరుగుతుందని పేర్కన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరిక..!

**ఆదోని,జనవరి 6,ప్రభాతవార్త**



మండల పరిధిలోని అరెకల్ గ్రామ ఎంపిటిసి బోయ తిమ్మారెడ్డితో పాటు పలువురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి మాజీ ఇంచార్ జ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరుగుతున్న అభివృద్ధిని,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. రాబోయే ఐదేళ్లలో అరెకల్ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డెమాన్ గోపాల్,సాదిక్ వలి,కపటి మాజీ సర్పంచ్ మాధవ,కుప్పగల్ మాజీ సర్పంచ్ రాముడు,గణేకల్ ఎల్లప్ప,బంగారు బాబు, మల్లయ్య, తిమ్మప్ప, లక్ష్మయ్య,క్రిష్టప్ప,పెద్దతుంబళం శ్రీనివాస్,నరసప్ప,అలసందగుత్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి06, ప్రబాతవార్త :**



శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ, మలి ్లకార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మ వార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరధోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు, వేద,అగమ పండింతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీలో సత్తాచాటిన కర్నూలు అథ్లెట్స్



**కర్నూలు హాస్పిటల్, జనవరి 6, ప్రభాతవార్తః**

వెస్ట్ గోదావరి జిల్లా వేల్పూరు తణుకు మండలంలో నిర్వహించిన అండర్-16, 18, 20 స్త్రీల స్త్రీ, పురుషుల విభాగాలలో 59వ రా ష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ నందు సత్తా చాటిన కర్నూలు అథ్లెట్స్ అండర్-16 విభాగంలో కె మనీష్‌కు కాంస్య పతకం, బాలికల విభాగంలో టి లక్ష్మి శాంతికి సిల్వర్ పతకం, అండర్-20 విభాగంలో ఎస్ షేక్షావలి సిల్వర్ పతకం, బి వెంకటేష్ నాల్గవస్థానంలో నిలిచారు. అండర్-20 మహిళా విభాగంలో ఎం ప్రసన్నకుమారి సిల్వర్ పతకం, బి వీణకుమారి ఐదవస్థానాన్ని కైవసం చేసుకున్నారు. డి వెంకటేశ్వరి నాల్గవ స్థానం వీరందరు మీరట్‌లో జరగబోయే నేషనల్‌కు ఎన్నికయ్యారని తెలిపారు. అథ్లెట్స్ ఉద్దేశించి కర్నూలు డిస్ట్రిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరి కె సుబ్బరత్నాలు మాట్లాడుతూ నేషనల్ కూడ మంచి ప్రదర్శనతో పతకాలతో తిరిగి రావాలని అథ్లెట్స్‌ను అభినందించారు. టీమ్ మేనేజర్‌గా జి కాశీరావు కోచ్ ఎన్ వజ్రరాజులను కూడ అభినందించారు.

# ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జిలకు ఘన స్వాగతం పలికిన నాయకులు

**- పూలమాలలు వేసి ఆహ్వానించిన తెలుగు తమ్ముళ్లు**

**కౌతాళంరూరల్, జనవరి06, ప్రభాతవార్త;**



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డిలు సోమవారం కోసిగి మండలంలోని పల్లెపాడు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు వారికి పూలమాలలు, దుశ్శాలువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకులు మండలంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం ఇద్దరూ కలిసి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానం మరువలేనిదన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, తనయుడు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, జిల్లా, నియోజకవర్గ, మండలసా ్థయి నాయకులు ముత్తురెడ్డి, బాసలదొడ్డి ఈరన్న, అయ్యన్న, వక్రేని వెంకటేశ్వర్లు, యేసేబు, రామకృష్ణ, లక్ష్మయ్య, హాల్వి సిద్ధప్ప, రామలింగ, చంద్రన్న, వీరేష్, మహాదేవ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆత్మకూరు పట్టణంలో ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రారంభం

**: పోలీసుశాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**

**: 448మంది పోలీసు సిబ్బందితో విదులకు హాజరు**

**: మూడు రోజులు పాటు జరిగే ప్రార్థనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**





**ఆత్మకూరు,జనవరి06,ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో మొట్టమొదటి సారిగా చరిత్రలో నిలచిపోయో విదంగా ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రార్థనాలను రాయలసీమ ప్రాంతంలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల పరిధిలో వేలాది సంఖ్యలో మైనార్టీ సోదరులు తరలి రానున్నారు. నేటి నుంచి ఆత్మకూరు పట్టణంలోని పెద్ద మదరస సమీపంలో వివిదశాఖల అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రార్థనాలో శాంతి భద్రతాల పర్యవేక్షణ కొనసాగించే విదంగా పోలీసుశాఖ ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో దాదాపుగా 448మంది పోలీసు సిబ్బంది విదులకు హాజరవుతున్నారు. సోమవారం పట్టణంలో ఎండబ్ల్యు ఫంక్షన్‌హాల్‌లో విధులకు హాజరయ్యే పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ ప్రార్థనాలు ముగిసే వరకు శాంతి భద్రతాలకు విఘాతం కలిగించకుండా విధి నిర్వహణలో పకడ్బందీగా ఉండాలని సూచించారు.

ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో పర్యవేక్షన చేసే పోలీసు సిబ్బంది వివరాలు... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో నేటి నుంచి జరిగే ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రార్థనాలకు భారీ పోలీసు బందోబస్తూ ఏర్పాటు చేసే విదంగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో విదులు నిర్వహించనున్నారు. 3డిఎస్పీలు, 15మందిసిఐలు, పురుష ఎస్ఐలు 22, మహిళ ఎస్ఐలు 2, ఏఎస్ఐలు 37, మహిళ పోలీసులు 18, హెడ్‌కానిస్టేబుల్ 85, పోలీసులు 160, హోంగార్డులు 75, మహిళ హోంగార్డులు 5, స్పెషల్ పార్టీ సిబ్బంది 16, ఏఆర్ పోలీసులు 12మందితో మొత్తం 448మంది పోలీసు సిబ్బందితో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రార్థన జరిగే ప్రదేశంలో కంట్రోలు రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల పర్యవేక్షణ ద్వారా ఎప్పటికప్పుడు నిఘా విభాగం పనిచేస్తుంది. ఈ ప్రార్థనాలు రాయలసీమ ప్రాంతంలోని శ్రీశైలం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున్న నిర్వహించడం ఇదే మొదటిసారి ఇతర జిల్లాల ఈ ప్రార్థనాలకు లక్షలో మైనార్టీ సోదరులు తరలిరానున్నారు.



# మేజరు పంచాయితీలో అయన చెప్పిందే వేదమా? సర్పంచు ఉన్నా.. లేనట్లేనా..!?

**కోవెలకుంట్ల,జనవరి 6,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల, మేజరు గ్రామ పంచాయితీలో సర్పంచు ఉన్నా అన్ని తానై ఉపసర్పంచు వ్యవహరిస్తున్నారని పట్టణ తెలుగు దేశం పార్టి టౌన్ అద్యక్షులు పెనుగొండ రాజశేఖరు, ప్రముఖ లాయరు శ్రీకాంత్, తెలుగు దేశం నాయకులు కగ్రిమద్దెల మురళి, కగ్రిమద్దెల నాగేంద్ర కట్టుబడి కుళాయి, డాబా మోహన్‌రెడ్డి వాసగిరి నాగేంద్ర, మోహన్‌రెడ్డిలు అరోపించారు. సోమవారము స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల మేజరు పంచాయితీలో పేరుకే సర్పంచు అంతా ఉపసర్పంచు పెత్తనము చెల్లాయిస్తున్నాడని తెలుగు తమ్ముళ్ల పెనుగొండ.రాజశేఖరు, కగ్రిమద్దెల.మురళీ, లాయరుశ్రీకాంత్‌లు అరోపించారు. ముఖ్యంగా అయన సర్పంచును పక్కన పెట్టి గ్రామపంచాయితీ అఫీసులో అన్నీ అయనై వ్యవహరించడము నిజం కాదా? మీరు గ్రామ పంచాయితీ పనుల్లో ఏఏ వార్డులలో ఎంత మంది వార్డు సభ్యులకు ఎన్ని పనులు ఇచ్చారని ప్రశ్నించారు.భవన నిర్మాణానికి వచ్చే అనుమతులల్లో అందరికి ఒకే విదముగా ఫీజులు వసూలు చేశారా? మీకు కావల్సిన వారికి ఒకం కంగా మిగిలిన వారికి మరో రకముగా వసూలు చేశారని అరోపించారు. అలాగే ఈఒ చేయల్సిన పనుల్లో మీరు ఎ ందుకు జోక్యంచేసుకుంటున్నారని ఉపసర్పంచును వారు ప్రశ్నించారు అలాగే మీ మాట వినలేదని ఎంతోమంది విఅర్ఓలను ఈఒలను బదలీ చేయించారని అరోపించారు. అలాగే ఇందిరమ్మ కాలనీ, యల్‌యం కాంపౌండు లాంటి ఎస్సి,బిసి, కాలనీలకు కనీస వసతులు కల్పించలేదని అరోపించారు.యస్‌అర్‌బిసి జగనన్న కాలనీల్లో మీ బందువులకు బినామీలకు పట్టాని ఇప్పించారని కాని బీదలకు ఇప్పించలేదని కనీసము మీ అఫీసుల్లో పని చేసే వాళ్లకి కూడా ఇప్పించా లేదని అరోపించారు. ఇప్పుడు మీరు వున్న కాలనీ జిపికి ఎంత భూమి రిజిష్టరు చేయించారని ప్రశ్నించారు.అలాగే ఇపుడు ఈఒర్డిగా పని చేస్తున్న ప్రకాశ్‌నాయుడును తన్ని తరిమి వేసింది నిజం కదా? అలాగే బాలాంజనేయులు సార్ మీ మాట వినలేదని 6 నెలలకే బదలీ చేయించారని అరోపించారు. ముఖ్యంగా ఉద్యోగుల అత్మసైర్యం దెబ్బతీసే విదముగా భయపెట్టి పనులు చేయించలేదని అరోపించారు.ఉపససర్పంచుగా ప్రతి శిలాపలకపై మీ పేరు వేయించుకున్నారుఒక్కర అదికారి పేరైనా వేశారా?మీ సొంత నిదులేమి పట్టెలేదని అరోపించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారము సర్పంచు పేరున శిలాపలక వేస్తారు అన్ని చోట్ల మీ పేరు ఎందుకని అరోపించారు. గ్రామాబివృద్ది కొరకు పాటు పడే వ్యక్తి అయితే సర్పంచుకు,ఈఒకు ఏ నాడైన స్వేచ్ఛ కల్పించారా అని ప్రశ్నించారు. వారికి స్వే ఇస్తే తెలుగు దేశం పార్టి తరుపున మేము సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి కూడా ఈఒకు గ్రామాబివృద్ది కొరకు పని చేయాలని అదేశాలు జారీ చేశారు మంత్రి అదేశాల ప్రకారమే ఈఒ పని చేస్తున్నారు.వివాదాలు సృష్టించకుండా గ్రామాబివృద్దికొరకు అందరము కలిసి శ్రమిద్దామని పిలుపు నిచ్చారు.



# పట్టుబడ్డ అక్రమ ఇసుక నిల్వలను .. అనుమతిల్లేకుండా తరలింపు ..!

**- సీజ్ చేసిన ఇసుక తరలింపుకు బాద్యులైన వారిపై శాఖ పరమైన చర్యలుంటాయి**

**- డిప్యూటీ తాహశీల్దార్ వివరణ**

**కోడుమూరు,జనవరి 6, ప్రభాతవార్త :**



ఆన్‌లైన్ అనుమతుల్లేకుండా కోడుమూరు నుంచి గూడూరుకు వెళ్లే రహదారి పక్కన అక్రమంగా నిల్వ చేసిన దాదాపు 740 టన్నుల ఇసుక దంపులను కోడుమూరు సి.ఐ తబ్రేజ్,స్థానిక రెవెన్యూ,మైనింగ్ అధికారులు గుర్తించి ఆ ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలతో ఉంచిన విషయం తెలిసిందే. అలాగే అదే రహదారిలోనే మరో చోటైన బిఎస్ఎన్ కార్యాలయం,ట్రాన్స్‌కో కార్యాలయాల సమీపంలో కూడా భారీగా అక్రమంగా ఇసుక నిల్వలను డంపు చేశారు. ఈ నిల్వలను మూడు శాఖల అధికారుల దాడులతో అక్రమ ఇసుక నిల్వలను సీజ్ చేసిన విషయం విదితమే. అయితే ఈ భారీ ఇసుక దంపులు ఎవ్వరి ప్రమేయంతో నిల్వ చేశారు.., లేదా.. ఇక్కడి నుంచి మరే ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఇసుక మాఫియా ఏదైనా పన్నాగం పన్నిందా.. లేక కాంట్రాక్టర్ పనా... అనే విషయాలు వెలుగు లోకి రావాల్సి ఉంది. అయితే వీటిపై అధికారులు అక్రమ ఇసుక దొరికిందని గుర్తించారు తప్ప ఆ ఇసుకపై అక్రమార్కులెవ్వరనే వాటిపై ఎలాంటి విచారణ చేయలేక అంతటితోనే తమ పనిని ముగించుకున్నారేది తెలుస్తోంది. ఏది ఎద్దైతేనేం సీజ్ చేసిన ఇసుకను అదే స్థలం పక్కన జరిగే కల్వర్టు పనికి గత వారం రోజుల నుంచి ఒక కాంట్రాక్టర్ ఇసుక నిల్వలను అనుమతిల్లేకుండా యథేశ్ఛగా వినియోగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కంచే చేను మేసిందనే చందాన పట్టుబడిన ఇసుక పక్కదారి పట్టిందనే చెప్పాలి. అధికారుల ప్రమేయంతో సీజ్ చేసిన ఇసుకను వాడాలంటే మరో అధికారి అనధికారంగా ఇచ్చిన అనుమతితో ఇసుకను వినియోగించారనే విషయాలు తెరపైకి వచ్చాయి. ఇది ఇలా ఉండగా సీజ్ చేసిన ఇసుక తరలింపుకు ఏ అధికారి ప్రమేయంతో ఆ పనికి పూనుకొని తప్పుచేశాడు .. ఆ తప్పుపై ... ఏ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తారో అనే విషయాలు ధర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది.

**సీజ్ చేసిన ఇసుకను అనుమతుల్లే కుండా వినియోగించిన విషయంపై విచారణ చేయిస్తాం :** కోడుమూరులో అధికారులకు పట్టబడ్డ అక్రమ ఇసుక నిల్వలను అనుమతుల్లే కుండా ఇసుకను తరలించిన కోనంపై విచారణ చేయిస్తామని డిప్యూటీ తాహశీల్దార్ రామాంజినేయులు తెలిపారు. విచారణలో తరలింపుకు బాద్యులైన వారిపై చర్యలు తీసుకంటామని సమాధానమిచ్చారు.

# ప్రజాసమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి..!

**- సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని,జనవరి 6,ప్రభాతవార్త**

పిజిఆర్ఎస్‌లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగ నాణ్యతగా వేగవంతంగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్‌లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో సమస్యలను బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి కె వసుంధర,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు,వేణుసూర్య,డిఎల్‌పిఓ నూర్జహాన్,గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్,డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి,ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తుల దర్శనంకు పెద్దపీట

**: ఈఓ శ్రీనివాసరావు**

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి06, ప్రభాతవార్త**



శ్రీశైల మల్లన్న దర్శనార్థం తరలివచ్చే సామాన్య భక్తులకు దర్శనం కల్పించే విధంగా వారికి ఎక్కువ సమయం వెచిఉండకుండా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం త్వరితగతిన ఉండే విధంగా పెద్దపీట వేయడం జరిగిందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాది కారి యం.శ్రీనివాసరావు సోమవారంనాడు స్పష్టం చేసారు. సామాన్య భక్తులు ఎక్కువ సమయం కంపార్ట్‌మెంట్లలో వేచిఉండడం,అ సౌకర్యంగా ఉండడం వైదిక కమీటి వారి దృష్టికి తీసుకుపోవడం,క్షేత్రసిబ్బంది, పర్యవేక్షులతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఉదయం,సాయంత్రం రెండు స్లాట్లు మాత్రమే గతంలో ఉన్నా టికేట్ల స్థానంలో ఉదయం,సాయంత్రం వేళల్లో ఆన్‌లైన్ టికేట్లు మాత్రమే స్పర్శదర్శనంకు ఇవ్వడం ద్వారా సామాన్య భక్తులు ఎవ్వరు కూడా తమ సమయాన్ని వృదా చేసుకోకుండా దర్శనం చేసుకోవాడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతంకు మహాశివరాత్రి,ఉగాది పర్వదినాలు ఉన్న నేపథ్యాంలో ఇదే విధమైన నిర్ణయాలు కొనసాగుతాయని చెప్పారు.తదుపరి భక్తుల నుండి,వైధిక కమీటి నుండి వచ్చే సూచనలన్నింటిని సమన్వయం చేసుకోని నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వ్యాఖ్యనించారు.సామాన్య భక్తుల మనోభావాలు, వారి యొక్క దర్శనం ఎక్కువ సమయం తీసుకోకుండా ఉండేందుకు మాత్రమే ఈ నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని భక్తులందరిని కోరడం జరుగుతుందని పేర్కన్నారు.

# రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీలో సత్తాచాటిన కర్నూలు అథ్లెట్స్



**కర్నూలు హాస్పిటల్, జనవరి 6, ప్రభాతవార్త:**

వెస్ట్ గోదావరి జిల్లా వేల్పూరు తణుకు మండలంలో నిర్వహించిన అండర్-16, 18, 20 స్త్రీల స్త్రీ, పురుషుల విభాగాలలో 59వ రా ష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ నందు సత్తా చాటిన కర్నూలు అథ్లెట్స్ అండర్-16 విభాగంలో కె మనీష్‌కు కాంస్య పతకం, బాలికల విభాగంలో టి లక్ష్మి శాంతికి సిల్వర్ పతకం, అండర్-20 విభాగంలో ఎస్ షేక్షావలి సిల్వర్ పతకం, బి వెంకటేష్ నాల్గవస్థానంలో నిలిచారు. అండర్-20 మహిళా విభాగంలో ఎం ప్రసన్నకుమారి సిల్వర్ పతకం, బి వీణకుమారి ఐదవస్థానాన్ని కైవసం చేసుకున్నారు. డి వెంకటేశ్వరి నాల్గవ స్థానం వీరందరు మీరట్‌లో జరగబోయే నేషనల్‌కు ఎన్నికయ్యారని తెలిపారు. అథ్లెట్స్ ఉద్దేశించి కర్నూలు డిస్ట్రిక్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరి కె సుబ్బరత్నాలు మాట్లాడుతూ నేషనల్ కూడ మంచి ప్రదర్శనతో పతకాలతో తిరిగి రావాలని అథ్లెట్స్‌ను అభినందించారు. టీమ్ మేనేజర్‌గా జి కాశీరావు కోచ్ ఎన్ వజ్రరాజులను కూడ అభినందించారు.

# అచ్చోటనే .. ఇద్దరు దంపలిద్దరు దుర్మరణం... నేడొకరు మృతి

**- పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు**

**- సంఘటనా స్థలానికి చేరుకున్న కోడుమూరు సి.ఐ ,ఎస్.ఐ**

**కోడుమూరు,జనవరి 6, ప్రభాతవార్త :**

కోడుమూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దంపలిద్దరు మృతి చెందిన సంఘటనను మరువకముందే అదే ప్రాంతంలోనే సోమవారం రాత్రి మరోకరు కోడుమూరు పట్టణానికి చెందిన సప్పోగు విజయ్ (55)లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉదయం మృతుడు విజయతో పాటు భార్య సంతోషమ్మ, బంధువులతో కలిసి కర్నూలు పెద్దాసుపత్రిలో వారి బంధువు ఒకరు మృతి చెందాడు. ఆసుపత్రిలో చనిపోయిన వ్యక్తిని చూసేందుకు కోడుమూరులోని అద్దె కారులో కర్నూలుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి కోడుమూరుకు బయల్దేరి వస్తుండగా



వారి కారుకు కొత్తురు గ్రామానికి చేరుకుంటుండగానే ప్రాణాంతకంగా మారిన ప్రాంతంలో కారుకు కుక్క అడ్డం రావడంతో ఆ కుక్కను తప్పించబోయి కారు బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణం చేస్తున్న సప్పోగు విజయ్ అక్కడికక్కడే మృతి చెందగా, భార్య సంతోషమ్మకు, మరో నల్గురికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన వెంటనే కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ ఎ.పి శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం గాయాలైన వారిని వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్‌సి వర్గీకరణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది..!

**- ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి**



**పెద్దకడుబూరు,జనవరి 6,ప్రభాతవార్త :** సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎస్‌సి వర్గీకరణకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి నాయకులు విజయ్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి బివి మోహన్‌రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన హనుమంతరెడ్డి మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు పెద్దకడుబూరు రావడం జరిగిందని తన తండ్రితో సంబంధం ఉన్న ప్రతి టిడిపి నాయకుడిని గుర్తు పెట్టుకుంటానని గతంలో ఆయన చేసిన అభివృద్ధి మండలంలో ఇప్పటికీ స్పష్టంగా కనబడుతుందన్నారు. నియోజకవర్గం వేరైనా తాను పెద్దకడుబూరుకు వస్తే తన తండ్రి అనుచరులు తనకు ఘనస్వాగతం పలికినందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటం జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పిన విధంగా మరియు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా వర్గీకరణ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఏ వర్గానికి అన్యాయం జరుగకుండ ఎస్‌సి వర్గీకరణ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బివి అనుచరులకు టిడిపిలో అన్యాయం జరుగుతుందని తన దృష్టికి తెచ్చారని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డితో మాట్లాడి ప్రతిఒక్కరికి న్యాయం చేస్తామన్నారు. టిడిపి నాయకులు ఎల్ హనుమంతరెడ్డి,ఏసేపు, విజయ్‌కుమార్, దశరథరాముడు,ఈరప్ప నాయుడు,రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి టిడిపిలోకి చేరిక..!

**ఆదోని,జనవరి 6,ప్రభాతవార్త**



మండల పరిధిలోని అరెకల్ గ్రామ ఎంపిటిసి బోయ తిమ్మారెడ్డితో పాటు పలువురు వైసిపి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి టిడిపి మాజీ ఇంచార్జ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరుగుతున్న అభివృద్ధిని,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయన్నారు. రాబోయే ఐదేళ్లలో అరెకల్ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డెమాన్ గోపాల్,సాదిక్ వలి,కపటి మాజీ సర్పంచ్ మాధవ,కుప్పగల్ మాజీ సర్పంచ్ రాముడు,గణేకల్ ఎల్లప్ప,బంగారు బాబు, మల్లయ్య, తిమ్మప్ప, లక్ష్మయ్య,క్రిష్టప్ప,పెద్దతుంబళం శ్రీనివాస్,నరసప్ప,అలసందగుత్తి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జిలకు ఘన స్వాగతం పలికిన నాయకులు

**- పూలమాలలు వేసి ఆహ్వానించిన తెలుగు తమ్ముళ్లు**

**కౌతాళంరూరల్, జనవరి06, ప్రభాతవార్త;**



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి.జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్ర రెడ్డిలు సోమవారం కోసిగి మండలంలోని పల్లెపాడు గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు వారికి పూలమాలలు, దుశ్శాలువాలు వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ తమ అభిమాన నాయకులు మండలంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల అనంతరం ఇద్దరూ కలిసి రావడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానం మరువలేనిదన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య, తనయుడు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు ముత్తురెడ్డి, బాసలదొడ్డి ఈరన్న, అయ్యన్న, వక్రేని వెంకటేశ్వర్లు, యేసేబు, రామకృష్ణ, లక్ష్మయ్య, హాల్వి సిద్ధప్ప, రామలింగ, చంద్రన్న, వీరేష్, మహదేవ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్ క్లాస్ రూమ్ ప్రారంభం

**: ప్రారంభించనున్న రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి లోకేష్**

**: పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జనవరి 06, ప్రభాతవార్త :**

జనవరి 8వ తేదీ లోపు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా డిఈఓ ను ఆదేశించారు. సోమవారం స్థానిక సుంకేసుల రోడ్డు లో ఉన్నటువంటి మున్సిపల్ కౌన్సిల్ హాల్ పైన వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కొరకు జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 9వ తేదిన రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి వర్యులు వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించనున్నారన్నారు. వర్చువల్ ఇంటరాక్టివ్ డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు కి సంబంధించి పెండింగ్ లో పార్టిషన్, సీలింగ్, ఇంటర్నెట్ సదుపాయం, కంప్యూటర్ ల ఏర్పాటు తదితర పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాలల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులకు బోధనకు వీలుగా ఇంటర్నెట్ కనెక్షన్, స్పీడ్ లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా విద్యా శాఖ అధికారి పాల్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నకు సహస్ర దీపార్చనలు

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి06, ప్రబాతవార్త :**



శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లకు సోమవారంసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మ వార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన,వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు, వేద,అగమ పండింతులు పాల్గొన్నారు.

# పౌర గుర్తింపు సర్వే త్వరగా పూర్తిచేయాలి

**కర్నూలు మున్సిపల్, జనవరి 6, ప్రభాతవార్త:**



ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరిగతిన గుర్తించి వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వివిధ రకాల ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదుకాని పౌరులు నగరంలో దాదాపు 47,700 మంది వరకు ఉన్నారని వారి వివరాలు ప్రభుత్వం అయా సచివాలయాలకు పంపించనున్నారు. వారిని గుర్తించి తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు సిబ్బంది ధృవీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం సహాయనిధి

**-ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



**జూపాడుబంగ్లా, జనవరి 6, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి తసహాయనిధితో ఎంతో మంది పేదలకు మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు గ్రామానికి చెందిన చిన్న ముంతల శిరోమణికి మంజూరైన రూ.81 వేలు సిఎం రీలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే సోమవవారం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం సహానిధి వరంలాంటిదన్నారు. ఎంతో మంది పేదలు అధునాతన వైద్య సేవలను పొంది సిఎం సహాయ నిధి ద్వారా చేయూతను అందుకుంటున్నారన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పోరేటర్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమం త్రి సహానిధి అండగా నిలుస్తుందన్నారు, రాష్ట్రం ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఎన్టీఆర్ ఆరోగ్య భరోసా కింద కార్పోరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు. మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ చికిత్స పొందిన భాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహానిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహానిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారనారు. ఈ కార్యక్రమంలో తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఓ గోనిక ృష్ణ, ఎపిఎం అంబమ్మ, టిడిపి సీనియర్ నాయకులు మాంద్ర సురేంద్రనాడజ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్, టిడిపి మండల కన్వీర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, టిడిపి నాయకులు రమణారెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆత్మకూరు పట్టణంలో ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రారంభం

**: పోలీసుశాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తూ**

**: 448మంది పోలీసు సిబ్బందితో విదులకు హాజరు**

**: మూడు రోజులు పాటు జరిగే ప్రార్థనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**





**ఆత్మకూరు,జనవరి06,ప్రభాతవార్త:**

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలో మొట్టమొదటి సారిగా చరిత్రలో నిలచిపోయో విదంగా ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రార్థనాలను రాయలసీమ ప్రాంతంలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల పరిధిలో వేలాది సంఖ్యలో మైనార్టీ సోదరులు తరలి రానున్నారు. నేటి నుంచి ఆత్మకూరు పట్టణంలోని పెద్ద మదరస సమీపంలో వివిదశాఖల అధికారుల అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రార్థనాలో శాంతి భద్రతాల పర్యవేక్షణ కొనసాగించే విదంగా పోలీసుశాఖ ప్రత్యేక నిఘా విభాగాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో దాదాపుగా 448మంది పోలీసు సిబ్బంది విదులకు హాజరవుతున్నారు. సోమవారం పట్టణంలో ఎండబ్ల్యు ఫంక్షన్‌హల్‌లో విధులకు హాజరయ్యే పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ ప్రార్థనాలు ముగిసే వరకు శాంతి భద్రతాలకు విఘాతం కలిగించకుండా విధి నిర్వహణలో పకడ్బందీగా ఉండాలని సూచించారు.

ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ఆధ్వర్యంలో పర్యవేక్షన చేసే పోలీసు సిబ్బంది వివరాలు... నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో నేటి నుంచి జరిగే ఉమూమి తబ్లిగీ ఇస్తేమా ప్రార్థనాలకు భారీ పోలీసు బందోబస్తూ ఏర్పాటు చేసే విదంగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో విదులు నిర్వహించనున్నారు. 3డిఎస్పీలు, 15మందిసిఐలు, పురుష ఎస్ఐలు 22, మహిళ ఎస్ఐలు 2, ఏఎస్ఐలు 37, మహిళ పోలీసులు 18, హెడ్‌కానిస్టేబుల్ 85, పోలీసులు 160, హోంగార్డులు 75, మహిళ హోంగార్డులు 5, స్పేషల్ పార్టీ సిబ్బంది 16, ఏఆర్ పోలీసులు 12మందితో మొత్తం 448మంది పోలీసు సిబ్బందితో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రార్థన జరిగే ప్రదేశంలో కంట్రోలు రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల పర్యవేక్షణ ద్వారా ఎప్పటికప్పుడు నిఘా విభాగం పనిచేస్తుంది. ఈ ప్రార్థనాలు రాయలసీమ ప్రాంతంలోని శ్రీశైలం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున్న నిర్వహించడం ఇదే మొదటిసారి ఇతర జిల్లాల ఈ ప్రార్థనాలకు లక్షలో మైనార్టీ సోదరులు తరలిరానున్నారు.

